# ఆపరేషన్ గరుడ

**భీమవరం-నవభూమి:** జిల్లాలో ఆపరేషన్ గరుడతో ఔషధ విక్రయాల్లో అక్రమ దందా బయట పడింది. మత్తు ప్రేరేపిత డ్రగ్స్, గర్భవిచ్ఛిత్తి, వయాగ్రా మందులను పెద్ద మొత్తంలో అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తాడేపల్లిగూడెం, తణుకు, అత్తిలిలో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. డ్రగ్స్, గంజాయి నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన ఈగల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్సుమెంట్ డ్రగ్స్ తనిఖీ అధికారులు తనిఖీలు చేపట్టారు. మూడు పట్టణాలలో ముఖ్యమైన మందుల దుకాణాల్లో తనిఖీ చేశారు. గీతా ఫార్మసూటికల్ కంపెనీలో శ్రీను అక్రమ విక్రయాలు సాగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. జిల్లా డ్రగ్స్ విభాగం అందించిన సమాచారం మేరకు శ్రీనును అదుపులోకి తీసుకుని విచారించారు. పెద్ద మొత్తంలో డ్రగ్స్, వయాగ్ర, గర్భవిచ్ఛిత్తి మందులు స్వాధీనం చే సుకున్నారు. నిందితుడి అరెస్టుపై అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. ఏడాది క్రితం సీజ్ చేసినా..తాడేపల్లిగూడెంలో ఏడాదిక్రితం ప్రముఖ మందుల షాపును సీజ్ చేశారు. తాజాగా మరోపేరుతో మందుల షాపును తెరిచారు. గర్భవిచ్ఛిత్తి మందులు, మానసిక ఒత్తిళ్లకు సంబంధించిన మందులు డాక్టర్ సిఫార్సు ఉంటేనే విక్రయించాలి. జిల్లాలో ఏడాది నుంచి మందుల షాపులపై నిఘా పెంచడంతో ఇలాంటి మందులు విక్రయించడానికి వ్యాపారులు భయపడుతున్నారు. తాజాగా ఆపరేషన్ గరుడ



పేరిట ప్రముఖ మందుల షాపుల్లో తనిఖీల్లో అక్రమ విక్రయాలను గుర్తించారు. వారిపై కఠిన చర్యలు తీసుకోడానికి రంగం సిద్ధం చేస్తున్నారు.

## గుబ్బల మంగమ్మ తల్లిని దర్శించుకున్న కొల్లేటి సంక్షేమ సమితి చైర్ పర్సన్ ముంగర ఉమాదేవి



**దెందులూరు మార్చి 24 నవభూమి :**కొల్లేటి గ్రామాల ప్రజలందరూ పాడిపంటలతో ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో ఉండేలా చూడు తల్లి అని జంగారెడ్డిగూడెం సమీపంలోని బుట్టాయిగూడెం అడవి ప్రాంతాల్లో ఉన్న చల్లని తల్లి గుబ్బల మంగమ్మ తల్లిని కొల్లేటి లంక గ్రామాల ఆడపడుచు టిడిపి మహిళా ఫైర్ బ్రాండ్. కొల్లేరు సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి కోరుకున్నారు. గుబ్బల మంగమ్మ తల్లిని కుటుంబ సమేతంగా దర్శించుకుని వేట పోతును సమర్పించి మొక్కు తీర్చుకున్నారు. కొల్లేరు గ్రామాల ప్రజలందరూ బాగుండాలని అభివృద్ధి చెందాలని ఆ పెద్దింట్లమ్మతో పాటు చల్లని తల్లి గుబ్బల మంగమ్మ తల్లి ఆశీస్సులు కూడా కొల్లేరుల లంక గ్రామ ప్రజలపై ఉండాలని ముంగర ఉమాదేవి కోరుకుని మొక్కు తీర్చుకున్నారు.

## 30 నుండి కొవ్వలిలో గోవాడ అంకమ్మ తల్లి జాతర మహోత్సవం

### 2వ తేదీన భారీ అన్నదానం




**దెందులూరు మార్చి 24 నవభూమి :**కొవ్వలి గ్రామాన్ని చల్లగా కాపాడే గ్రామ దేవత గోవాడ అంకమ్మ తల్లి జాతర మహోత్సవం ఈ నెల 30వ తేదీ నుండి అంగరంగ వైభవంగా అంకమ్మ తల్లి జాతర జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ గోవాడ నాగరాజు తెలిపారు. ఆదివారం ఉత్సవ సందర్భంగా వందలాది మంది భక్తుల ఆధ్వర్యంలో గోవాడ అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి ఉగాది జాతర కార్యక్రమాన్ని చేయడం జరుగుతుందని అన్నారు. కొవ్వలి గ్రామం తో పాటు శివారు గ్రామాల ప్రజలందరూ పాడిపంటలతో సుఖసంతోషాలతో ఆరోగ్యంగా చల్లగా చూడాలని అంకమ్మ తల్లిని కోరుకుంటామని రెండో తేదీన వేలాదిమందికి గోవాడ అంకమ్మ తల్లి ఆలయ ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని కొవ్వలి గోవాడ అంకమ్మ తల్లి జాతర ఉత్సవ కమిటీ సెక్రటరీ గోవాడ శ్రీను. వైస్ ప్రెసిడెంట్ శీలం అప్పారావు. క్యాషియర్ గుల్లపూడి రమేష్. సభ్యులు గుళ్లపూడి శ్రీను. గోవాడ దుర్గారావు గోవాడ సాంబ. కొల్లూరు సాయి తెలిపారు.

## అనాతవరం గ్రామానికి మంచి నీటి సమస్య



**మమ్ముడివరం (నవభూమి)**ముమ్మిడివరం నియోజవర్గం ముమ్మిడివరం మండలం అనాతవరం గ్రామమునునకు మంచి నీటి సమస్య పరిష్కరమునకు వాటర్ ట్యాంకు నిర్మానం కోసం రెండు సేంట్లు భూమినీ ఆ గ్రామ ప్రజలు మంచినీటి సమస్య లేకుండా అమలాపురం నియోజవర్గం టిడిపి నాయకులు గంధం పల్లం రాజు, రెండు సేంట్లు తన భూమిని కేటాయించడం పట్ల ఆయనకు మా గ్రామ నాయకులు సత్కారం చేయడం జరిగింది.

## ఆర్టీసీ నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు

**రావులపాలెం మార్చి నవభూమి:** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) ఆధ్వర్యంలో రావులపాలెం బస్ డిపోకు నూతనంగా సమకూర్చిన రెండు అల్ట్రా డీలక్స్ బస్సులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రయాణికుల సౌలభ్యం కోసం ఈ బస్సులను సాలూరు మరియు భద్రాచలం రూట్లకు కేటాయించినట్లు తెలిపారు. అంతేకాకుండా, త్వరలో రెండు వెన్నెల ఏసీ స్లీపర్ బస్సులు కూడా ప్రయాణికుల అందుబాటులోకి రానున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, జక్కంపూడి వెంకటస్వామి, మైగపుల గురవయ్య నాయుడు, నందం సత్యనారాయణ, ధరణాల రామకృష్ణ, కోట వెంకటేశ్వరరావు తో పాటు కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏలూరు కలెక్టరేట్ ముందు కోకో రైతుల ధర్నా

◆ కంపెనీలు కోకో గింజలు కొనుగోలు చేయకపోవడం అన్యాయం ◆ రైతుల వద్ద ఉన్న కోకో గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి
◆ కోకో రైతులను ఆదుకోకపోతే ఆత్మహత్యలు శరణ్యం ◆ ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ ముందు ధర్నా






**దెందులూరు మార్చి 24 నవభూమి :**కోకో గింజల కొనుగోళ్ళను కంపెనీలు నిలిపివేయడం వలన కోకో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కోకో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏలూరు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. రైతులు వద్ద ఉన్న కోకో గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలంటూ కోకో రైతులు నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని స్పందన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారికి కోకో రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడారు. గత నెల రోజులుగా కోకో రైతులు కోకో గింజలు కొనుగోలు,ధర సమస్యలపై రోడ్లెక్కి ఆందోళన చేస్తున్నారని చెప్పారు. ఈ సమస్యలపై అధికారులు, ప్రభుత్వం కంపెనీలతో మాట్లాడినా కోకో గింజలు కొనుగోలు కంపెనీలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఆన్ సీజన్ కోకో గింజలు కొనుగోలు చేయకపోవడం అన్యాయమన్నారు. కోకో తోటలు కౌలుకు తీసుకున్న కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర ఇవ్వడం లేదన్నారు. వివరంగా నష్టపోయి అప్పులు పాలు అవుతున్న కోకో రైతులకు ఆత్మహత్యలే శరణ్యం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తగిన పరిష్కారం చూపకుండా మరింత ఆలస్యం చేస్తే కోకో రైతులు మరింతగా నష్టపోతారని చెప్పారు. కంపెనీలు రైతులను భయపెట్టి రోజురోజుకీ ధర తగ్గించి వేస్తున్నాయని చెప్పారు. కిలో కోకో గింజలకు గత నెల రోజుల క్రితం రూ.650 ఉంటే ఆధరను రూ 550,ఆపై రూ. 500 తగ్గించి వేస్తూ రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆన్ సీజన్ గింజలను రూ. 200 నుండి రూ. 240 కే కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. కిలో కోకో గింజలకు రూ.900 ధర కల్పించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వమే రంగంలోకి దిగి కోకో రైతుల వద్ద ఉన్న కోకో గింజలను వెంటనే కొనుగోలు చేయాలని, ధరల స్థిరీకరణ నిధి పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. విదేశీ కోకో గింజలు దిగుమతులు నిలుపుదల చేయాలని కోరారు. కోకో గింజలకు కనీస మద్దతు ధర ప్రకటించాలన్నారు. ఉద్యాన శాఖ నుండి రావాల్సిన సబ్సిడీ బకాయిలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కొబ్బరి రైతు సంఘం ఉపాధ్యక్షులు మున్నంగి సుబ్బారెడ్డి, పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారం పరిధి ఆయిల్ పామ్ రైతు సంఘం అధ్యక్షులు ఉండవల్లి వెంకట్రావు, ఆంధ్రప్రదేశ్ కోకో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గుడిబండి వీర రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కోనేరు సతీష్ బాబు వివిధ మండలాల నుండి వచ్చిన కోకో రైతులు పాల్గొన్నారు.

# రైతులను నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వం

◆ ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం దగా ◆ ఏపీ రైతు సంఘం నాయకులు



**ఆత్మకూరు-నవభూమి :**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తామని కూటమి ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు చెప్పారని అయితే కేంద్రాల ద్వారా నామాత్రంగా కొనుగోలు చేస్తున్నారని అందువల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలె వెంగయ్య విమర్శించారు. జిల్లాలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులను దగా చేస్తు న్నారని తెలిపారు. జిల్లాలో సుమారు వేల ఎకరాల్లో వరి ధాన్యం పండిందని సుమారు 18 లక్షల పుట్ల ధాన్యం రైతులు పండించారనితెలిపారు. ప్రభుత్వం ఇప్పటివరకు 15 వేల టన్నులు మాత్రమే రైతుల నుండి కొనుగోలు చేసినట్లు ఆయన అన్నారు. మిగిలిన దాన్యం మిల్లర్లు, దళారులు రైతులు నుండి తక్కువ ధరకు కొనుగోలు చేశారన్నారు. కొనుగోలు కేంద్రాలు అలంకారప్రాయంగా ఉన్నాయని ఈ కేంద్రాల్లో గోతాలు లేకపోవడం రైతులకి ట్రాన్స్పోర్ట్ కి లారీలు ఏర్పాటు చేయకపోవడం తదితర ఇబ్బందులను తట్టుకోలేక దళారులకు అడ్డంగా అమ్ముకున్నారన్నారు. రైతుల సుమారు 3000 నుండి 4000 రూపాయల వరకు పుట్టి ధ్యానానికి నష్టపోయారు అన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి రైతు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొంటామని జాయింట్ కలెక్టర్ సైతం చెప్పారని అన్నారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని క్వింటాకి 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు..జిల్లా రైతు సంఘం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు రైతాంగం 500 కోట్ల రూపాయల వరకు నష్టపోయిందని అన్నారు. జిల్లాలో 300 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం గోతాలు, లారీలు సిద్ధం చేశామ ని ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. ఈ కూటమి ప్రభుత్వం దళారులను కాపాడేందుకు ప్రయత్నిస్తుందని రైతులను నెట్టేట ముంచిందన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గురునాథం మాట్లాడుతూ ఈ బుచ్చిరెడ్డిపాళెం మండలంలో సుమారు 9 వేల ఎకరాల్లో వరి సాగు సాగిందని తెలిపారు. సుమారు 27 వేల టన్నులు దాన్యం పండిందని కానీ కొనుగోలు కేంద్రాల ద్వారా 3 వేల 200 టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని, రైతులు మిల్లర్లకు అడ్డంగా అమ్ముకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గండవరపు శ్రీనివాసులు, బిళ్ళ రఘురామయ్య, షేక్ జానీ బాషా, గరికపాటి సురేష్, చల్లకొలుసు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

◆ అధికారులు సమగ్రంగా పంట నష్టం అంచనా వేయండి ◆ అరటి రైతుల ఆత్మహత్యాయత్నం బాధాకరం
◆ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి ◆ వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, మార్చి 24 : నవభూమి :**ఈదురుగాలులతో జిల్లాలో పంటలు నష్టపోయిన ఉద్యాన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కోరారు. తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లో ఈదురుగాలులతో అరటి, మొక్కజొన్న, దానిమ్మ, బొప్పాయి తదితర ఉద్యాన పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. అధికారిక సమాచారం మేరకే సుమారు రూ.35 కోట్లకు పైగా నష్టం జరిగిందని పేర్కొన్నారు. యల్లనూరు, పుట్లూరు, పెద్దవడుగూరు, యాడికి, శింగనమల మండలాల పరిధిలో అరటి తోటలు దెబ్బతిన్నాయని తెలిపారు. పంట చేతికొచ్చే సమయంలో నేలకొరగడం బాధాకరమన్నారు. ప్రాథమిక అంచనా మేరకే శింగనమల, తాడిపత్రి నియోజకవర్గాల్లో సుమారు 1400 ఎకరాల్లో అరటి, బొప్పాయి, మామిడి పంట నష్టం జరిగిందన్నారు. అప్పులు చేసి పంటలు సాగు చేస్తే చేతికందాల్సిన పంట నేలనంటడంతో అన్నదాతల ఆవేదన అంతా ఇంతా కాదన్నారు. ఫిబ్రవరిలో అరటి టన్ను రూ.25 వేల వరకు ఉంటే ప్రస్తుతం పూర్తిగా ధరలు పడిపోయాయని తెలిపారు. ఇలాంటి తరుణంలో పెట్టుబడులు కూడా దక్కే సూచనలు కనిపించడం లేదన్నారు. అధికార యంత్రాంగం అన్ని పంటలకు సంబంధించి సమగ్రంగా నష్టం అంచనా వేసి రైతులను ఆదుకునే దిశగా ప్రభుత్వానికి నివేదిక పంపాలని కోరారు. అదేవిధంగా అకాల వర్షాలు, వడగళ్ల వానతో పంట నష్టపోయి యల్లనూరు మండలం నీర్జంపల్లికి చెందిన అరటి రైతులు లక్ష్మినారాయణ, వెంగప్పలు




ఆత్మహత్యకు యత్నించడం బాధాకరమని, ప్రభుత్వం రైతులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఎన్నికల సమయంలో పెట్టుబడి సాయంగా రూ.20 వేలు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం.. తీరా అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది పెట్టుబడి సాయం కూడా అందించలేదన్నారు. వైసీపీ హయాంలో ఉచిత పంటల బీమా పథకం ఎంతో మంది రైతాంగాన్ని ఆదుకుందని, కానీ చంద్రబాబు ఈ పథకానికి మంగళం పాడారని గుర్తు చేశారు. ఏదిఏమైనా అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పట్ల ప్రభుత్వం మానవత్వంతో వ్యవహరించాలని కోరారు.

# ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం

**బాపట్ల -నవభూమి :** ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద నుంచి జరిగిన అవగాన ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ పాల్గొని ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పాత బస్టాండ్‌లో మానవహారం నిర్వహించి,పిఎస్‌కే నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు,వైద్య సిబ్బంది మున్సిపల్ హైస్కూల్ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించి క్షయ వ్యాధి గురించి అవగాహన కల్పించారు. వరల్డ్ టీబీ దినోత్సవం సందర్భంగా ఎన్జీవో హోంలో సభను నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి బెస్ట్ ఎంప్లాయ్ కింద ఎంపికైన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ ఆహార పదార్థాలు అందించారు. ఈ ర్యాలీలో ఎన్‌టిఈపి స్టాఫ్,ఎన్జీవోస్,సుశీల, పిఎస్‌కే నర్సింగ్ కాలేజీ విద్యార్థులు,ఎన్సీసీ,మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు,ఉపాధ్యాయులు, అధికారి మహమ్మద్ సాదిక్,జిల్లావైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ దేవత మారెమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**కొత్తపేట మార్చి 24 నవభూమి :**కొత్తపేట మండలం వాడపాలెంలో కొలువై ఉన్న గ్రామ దేవత మారెమ్మ అమ్మవారిని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో త్సమా బాబు, బండారు బుల్లితాత,గణిశెట్టి పుల్లయ్యనాయుడు,బండారు వీరరాఘవులు, బండారు రాజేష్,చిక్కట్ల అబ్బు, బండారు మధు, బండారు శివరామకృష్ణ,మహిపాల అయ్యప్ప, వరగానా రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం

### నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### గత వైసీపీ పాలనలో రైతులకు పెద్దపీట



**అనంతపురం మార్చి24 నవభూమి :**శింగనమల నియోజకవర్గం యల్లనూరు మండలం నీర్జాంపల్లి గ్రామానికి చెందిన వెంగప్ప, లక్ష్మీనారాయణ రైతులు కొతకొచ్చిన పంట అకాల వర్షానికి నెలపాలవడంతో ఆదివారం మనస్తాపం గురై ఆత్మహత్యాయత్నం కు పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న వైసిపి నేత ఆలూరు సాంబ శివారెడ్డి అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా వైసిపి నేత ఆలూరు సాంబ శివా రెడ్డి మాట్లాడుతూగత వైసిపి పాలనలో రైతులను ప్రభుత్వం ఆదుకుంది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కనీసం రైతులను పట్టించుకున్న పాపాన లేదు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన రైతులు లక్షలు పెట్టుబడితో 20 ఎకరాల్లో పంట వేస్తే అకాల వర్షాలకు చేతికి వచ్చిన పంట నేలమట్టం కావడంతో ఆవేదనతో ఆత్మహత్యాయత్నం చేసుకుంటే కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతులకు సచివాలయాల్లో ఆర్బికేలను ఏర్పాటు చేసి రైతన్నలకు కష్టాలు వస్తే వెంటనే అధికారులు వెళ్లి ఎప్పటికప్పుడు పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించి పదిరోజుల వ్యవధిలోనే పంట నష్టం పరిహారం అందించాం. ప్రస్తుత కూటమి ప్రభుత్వంరైతన్నల కష్టాలను తీర్చకుండా గాలికి వదిలేసింది. రైతులకు భరోసా ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందింది. ఇప్పటికైనా కూటం ప్రభుత్వం రైతులను ఆదుకొని నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం మాటలు చెప్పకుండా వారికి జరిగిన పంట నష్టానికి వారం రోజుల్లో పంట నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులను ఇప్పుడు ఆదుకుంటే రాబోయే రోజుల్లో రైతన్నలు ఇలాంటి ఆత్మహత్యాయత్నాలకు పాల్పడకుండా ఉంటారని పేర్కొన్నారు.

## ఉద్యాన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### అధికారులు సమగ్రంగా పంట నష్టం అంచనా వేయండి

### అరటి రైతుల ఆత్మహత్యాయత్నం బాధాకరంబాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**అనంతపురం, మార్చి 24 నవభూమి :**ఈదురుగాలులతో జిల్లాలో పంటలు నష్టపోయిన ఉద్యాన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కోరారు. తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లో ఈదురుగాలులతో అరటి, మొక్కజొన్న, దానిమ్మ, బొప్పాయి తదితర ఉద్యాన పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. అధికారిక సమాచారం మేరకే సుమారు రూ.35 కోట్లకు పైగా నష్టం జరిగిందని పేర్కొన్నారు. యల్లనూరు, పుట్లూరు, పెద్దవడుగూరు, యాడికి, శింగనమల మండలాల పరిధిలో అరటి తోటలు దెబ్బతిన్నాయని తెలిపారు. పంట చేతికొచ్చే సమయంలో నేలకొరగడం బాధాకరమన్నారు. ప్రాథమిక అంచనా మేరకే శింగనమల, తాడిపత్రి నియోజకవర్గాల్లో సుమారు 1400 ఎకరాల్లో అరటి, బొప్పాయి, మామిడి పంట నష్టం జరిగిందన్నారు. అప్పులు చేసి పంటలు సాగు చేస్తే చేతికందాల్సిన పంట నేలనంటడంతో అన్నదాతల ఆవేదన అంతా ఇంతా కాదన్నారు. ఫిబ్రవరిలో అరటి టన్ను రూ.25 వేల వరకు ఉంటే ప్రస్తుతం పూర్తిగా ధరలు పడిపోయాయని తెలిపారు. ఇలాంటి తరుణంలో పెట్టుబడులు కూడా దక్కే సూచనలు కనిపించడం లేదన్నారు. అధికార యంత్రాంగం అన్ని పంటలకు సంబంధించి సమగ్రంగా నష్టం అంచనా వేసి రైతులను ఆదుకునే దిశగా ప్రభుత్వానికి నివేదిక పంపాలని కోరారు. అదేవిధంగా అకాల వర్షాలు, వడగళ్ల వానతో పంట నష్టపోయి యల్లనూరు మండలం నీర్జంపల్లికి చెందిన అరటి రైతులు లక్ష్మినారాయణ, వెంగప్పలు ఆత్మహత్యకు యత్నించడం బాధాకరమని, ప్రభుత్వం రైతులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఎన్నికల సమయంలో పెట్టుబడి ఎస్సీ ఎస్టీ లు సాగు చేసుకునే భూములకు, అసైన్డ్ భూములకు రక్షణ కల్పించండి దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ విజ్ఞప్తి చేశారు.



# ఫోన్ ఇన్‌తో సమస్యలు పరిష్కారం



**భీమవరం-నవభూమి:** ఈ నెల 12న ప్రయాణికులు లేవనెత్తిన పలు సమస్యల పరిష్కారానికి ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణాధికారి చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఆర్ఎం ఎన్‌వీఆర్ వరప్రసాద్ మాట్లాడుతూ 'చింతలపూ డికి చెందిన తొర్లపాటి బాబూరావు కోరిన విధంగా చింతలపూడి నుంచి విజయవాడకు ప్రత్యేక బస్సును శనివారం ప్రారంభించాం. ఉంగుటూరులో ఎక్స్‌ప్రెస్ సర్వీసులు నిలుపుదల చేయాలని స్థాని కుడు వంశీకృష్ణ అడిగిన విధంగా శనివారం నుంచి బస్సులు నిలుపుదల చేస్తున్నాం. ఏలూరు నుంచి మురళి, వెంకటేశ్వరరావు చేసిన ఫిర్యాదు మేరకు అధ్వానంగా వున్న ఏలూరు-విజయవాడ నాన్‌స్టాఫ్ బస్సులను మార్పు చేయించాం. జంగారెడ్డిగూ డెంలో డ్రైవర్‌పై వచ్చిన ఫిర్యాదుపై సమస్యను పరిష్కరించాం. ఆకివీడు వైస్ చైర్మన్ పుప్పాల సత్యనారాయణ ఫిర్యాదు మేరకు స్థానిక బస్టాండ్ వినియోగానికి చర్యలు తీసుకునేలా భీమవరం అసిస్టెంట్ డిపో మేనేజర్ సురేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పూర్తిస్థాయి వినియోగానికి చర్యలు తీసుకుని, బస్సులన్నీ అక్కడకు వచ్చేలా ఆదేశాలు జారీ చేశాం. తణుకు బైపాస్ రోడ్డులోని షర్మిష్ట రెస్టారెంట్ వద్ద బస్సులు ఆగేలా చర్యలు తీసుకున్నాం. తణుకు డిపోకు చెందిన హైదరాబాద్, తిరుపతి బస్సులు పట్టణంలోకి వెళ్లి బైపాస్ రోడ్డులోని షర్మిష్ట వద్ద ఆగేలా చర్యలు తీసుకున్నారు. ఇతర జిల్లాల బస్సులు ఆపేలా సంబంధిత జిల్లాల అధికారులకు సమాచారం ఇస్తాం' అని ఆర్ఎం వివరించారు.

## నకిలీ డాక్యుమెంట్లతో కురువల భూమి వైసీపీ నాయకుడు కబ్జా

### కబ్జా చేసిన తమ భూమిని ఇప్పించాలని సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



**పెద్దకడబూరు మార్చి 24 (నవభూమి):** పెద్దకడుబూరు మండల పరిధిలోని గంగులపాడు గ్రామానికి చెందిన 164 సర్వే నంబర్లో తమ తాతల కాలం నుంచి ఉన్న భూమిని సాగు చేసుకుని జీవించు చున్నాము. మా తాతగారు కొన్నట్టుగా రిజిస్టర్ డాక్యుమెంట్ కూడా మా దగ్గర ఉందని సబ్ కలెక్టర్కు తెలిపారు. మా భూమిని మాకు ఇప్పించాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు బాధితులు కురువ కృష్ణ,సోము సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. మండలంలోని ముక్కిరన్న అనే వ్యక్తి అక్రమంగా సదరు సర్వే నంబరు ఉన్న మా నాన్నగారు అయిన పెద్ద లింగప్ప పేరు మీద ఉన్న భూమిని రీ సర్వేలో సర్వేయర్లకు ముడుపులు చెల్లించి తన భార్య పేరు మీద ఆన్లైన్ నమోదు చేయించుకున్నారన్నారు. ఆ భూమి తమకు చెందినదని, మా గ్రామంలో ఎక్కడ ఎంక్వయిరీ చేసి తమకు ఇప్పించాలని సబ్ కలెక్టర్ కు విన్నవించారు. ఈ విషయంలో సబ్ కలెక్టర్ ప్రమీల అధికారులు బాధితులకు న్యాయం చేస్తారో లేదో వేచి చూడాలి.

## ప్రజలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి: డాక్టర్ సాయి తేజ



**ఒంగోలు, మార్చి 24 (నవభూమి)** రాష్ట్రంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని, ప్రజలు ఎండ తీవ్రత వల్ల వడదెబ్బకు గురికాకుండా ఉం డేందుకు జాగ్రత్తలను తీసుకోవాలని కిమ్స్ వైద్యులు కట్టా. సాయి తేజ తెలియజేశారు. ఆయన మాట్లా డుతూ.. లేత రంగు పలుచటి వస్త్రాలను ధరించి, గొడుగు సహాయంతోనే ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న రోజుల్లో ప్రజలు ప్రయాణాలు చేయాలని సూచిం చారు. మంచినీరు, మజ్జిగ అధికంగా సేవించాలన్నారు. ఎండలో ఎక్కువసేపు నిలబడటం, వేడి గాలిలో తిరగడం మంచిది కాదన్నారు. వీలైనంతవరకు చల్లటి ప్రదేశాలలో ఉండటాని అలవాటు చేసుకోవాలన్నారు. ఎండ తీవ్రత వల్ల వడదెబ్బ తగిలిన వ్యక్తి కి తలనొప్పి, తల తిరగడం, తీవ్రమైన జ్వరం మత్తునిద్ర వంటి లక్షణాలు ఉంటాయని, వారు వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్యుల సలహాలను పాటించాలని సూచించారు.

## అట్రాసిటీకి గురి అయిన బాధితులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన రాయితీలు త్వరగా ఇవ్వాలి

### జాయింట్ కలెక్టర్‌కు ఆర్‌పిఐ జిల్లా అధ్యక్షులు షేక్ మాబు వినతి



**నెల్లూరు,మార్చి 24,(నవభూమి)::** అట్రాసిటీకి గురి అయిన బాధితులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన రాయితీలు వెంటనే ఇవ్వాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ కార్తీక్ కు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ మాబు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా షేక్ మాబు మాట్లాడుతూ అట్రాసిటీకి గురి అయిన బాధితులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన రాయితీలు త్వరగా ఇవ్వాలని ఆర్ పి ఐ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో అట్రాసిటీకి గురి అయిన బాధితులకు ఇంతవరకు రాయితీలు ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు. అట్రాసిటీకి గురైన ఎస్టీలు షెడ్యూల్ ట్రైబ్స్ కు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు,రాయితీలు ఎలా తీసుకోవాలో కూడా తెలియని పరిస్థితిలో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకనైనా ఉన్నతాధికారులు స్పందించి అట్రాసిటీకి గురి అయిన బాధితులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన రాయితీలు త్వరగా ఇచ్చే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేసి.. బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆరికొండ సురేష్,ఎస్సీ,ఎస్టీ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కూరపాటి గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల మధుసూదన్,నిమ్మల సుబ్బయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి ప్రభుత్వ ఎక్స్ గ్రేషియా చెక్కును అందించిన ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట నవభూమి:** తన విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన గోపాలపురం ఫీల్డ్ అసిస్టెంట్ డొల్లా మోహన్ కుటుంబానికి ప్రభుత్వం అందజేసే ఎక్స్ గ్రేషియా అయిదు లక్షల రూపాయల చెక్కును కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సోమవారం వాడపాలెం కార్యాలయం వద్ద అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, కాస సాగర్, మైగపుల గురవయ్య నాయుడు మరియు తదితరులు పాల్గొన్నారు.




## చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి, జేసి ప్రకార్ జైన్

◆ 1న పెద్దగంజాంకు ముఖ్యమంత్రి చంద్రబాబు ◆ పండుగలా పెద్దాయన చంద్రబాబు కార్యక్రమం
◆ సమస్యలు లేని గ్రామంగా పెద్దగంజాంను తీర్చిదిద్దుతాం ◆ అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే ఏలూరి





**పర్చూరు, మార్చి 24 (నవభూమి)** ముఖ్యమంత్రి చంద్రబాబు ఏప్రిల్ ఒకటవ తేదీ పెద్దగంజాం పర్యటన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ ప్రకాష్ జైన్ తో కలిసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పరిశీలించారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 1న ముఖ్యమంత్రి చంద్రబాబు చిన్నగంజాం మండలం పెద్దగంజాం పంచాయతీ పరిధిలోని కొత్తగొల్లపాలెం గ్రామంలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. హెలిప్యాడ్ స్థలాన్ని అధికారులతో కలిసి చూశారు. పెన్షన్ల పంపిణీ లబ్ధిదారుల వివరాలు సేకరించారు. గ్రామమంతా కలిగి గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తుల ముఖాముఖి సభ స్థలాన్ని పరిశీలించారు. అలాగే కార్యకర్తల ముఖాముఖి సభా వేదిక, అధికారుల తో సమీక్ష సమావేశం ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామంలో రచ్చబండ వద్ద గ్రామస్తులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ఒకటో తేదీన గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని గ్రామస్తులతో ముఖాముఖి నిర్వహిస్తారని ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. సీఎం,అధినేత చంద్రబాబు పర్యటనను ప్రజలంతా పండుగల నిర్వహించాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబుకు అపూర్వ స్వాగతం పలకాలన్నారు. అధినేత రాకతో ఈ గ్రామ ఈ ప్రాంత రుపురేఖలు మారుతాయన్నారు. గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని వివరించారు. సమస్యలులేని గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామంలో 100% సిసి రోడ్లు, విద్యుత్ స్తంభాలు, నివాస గృహాలు, రైతులకు అగ్రికల్చర్ కనెక్షన్లు యుద్ద ప్రాతిపదికన ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఇంటికి మంచినీటి కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. గతంలో ఇచ్చిన ఇళ్ల స్థలాల వారికి విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి కనెక్షన్లు ఇవ్వాలన్నారు. ఎక్కడ కూడా ఎలాంటి లోటుబాట్లు లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులు ఆదేశించారు. వారం రోజులపాటు అధికార యంత్రాంగం ఇక్కడే ఉండి ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలని సూచించారు. సీఎం పర్యటన విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టిసారించాలని జాయింట్ కలెక్టర్ అధికార యంత్రంగానే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీరాల బాపట్ల ఆర్డీవోలు చంద్రశేఖర్ గ్లోరియా, డీఎస్పీలు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ కార్యక్రమానికి

# బాపట్ల జిల్లాకు సీఎం




**బాపట్ల - నవభూమి :** పేదల సేవలో పింఛన్ పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిన్నగంజాం మండలం చిన్న గొల్లపాలెం గ్రామానికి రానున్నారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చెప్పారు. ఏప్రిల్ ఒకటో తేదీన సీఎం పర్యటన ఖరారు నేపథ్యంలో జిల్లా అధికారులతో సోమవారం స్థానిక పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన జయప్రదం చేసేలా అధికారులు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. పర్చూరు నియోజకవర్గం పరిధిలోని చిన్నగంజాం మండలం పెదగంజాం రెవిన్యూ గ్రామం చిన్న గొల్లపాలెం గ్రామాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి సందర్శిస్తారని చెప్పారు. తొలుత వృద్ధులు,ఒంటరి మహిళ,దివ్యాంగుల్కెన లబ్ధిదారులతో మాట్లాడి వారికి పింఛన్ పంపిణీ చేస్తారన్నారు. 45 నిమిషాల పాటు పింఛన్ లబ్ధిదారులతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి గడుపుతారని కలెక్టర్ చెప్పారు. తదుపరి ఏర్పాటు చేసే ప్రజావేదిక ద్వారా ప్రజలనుద్దేశించి సభలో సీఎం ప్రసంగిస్తారన్నారు. సభ పూర్తి కాగానే ఒక గంట పాటు పార్టీ కార్యకర్తలతో సీఎం సమావేశం అవుతారన్నారు. తదుపరి జిల్లా అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. మొత్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన చిన్నగంజాం మండలంలో నాలుగు గంటలపాటు ఉంటుందని వివరించారు. ఈ నేపథ్యంలో కార్యక్రమం జయప్రదం అయ్యేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే చిన్న గొల్లపాలెం గ్రామాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్,ఆర్‌డిఓ,డిఆర్‌డిఏ పిడి,డ్వామా పిడి మరికొంతమంది అధికారులు పరిశీలించాలని కలెక్టర్ చెప్పారు. హెలీప్యాడ్ ప్రాంతం,పింఛన్ పంపిణీ చేసే లబ్ధిదారుల నివాస ప్రాంతం,సభా వేదిక,కార్యకర్తల సమావేశం,అధికారుల సమావేశ వేదికలను పరిశీలించాలన్నారు. తనిఖీ అనంతరం ఆ గ్రామంలో సామాజిక వనరులు,అవసరాలు,మౌలిక సదుపాయాలను గుర్తించి నివేదిక ఇవ్వాలని ఆయన సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా తక్షణమే చేపట్టే అంశాలపై ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ఆయా శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులు,సంక్షేమ కార్యక్రమాలు,పథకాల అమలు తీరుపై సంక్షిప్త సమాచారంతో నివేదిక సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,ఆర్‌డిఓ పి.గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

## 27న ఢిల్లీ ఎఐసిసి కార్యాలయంలో

# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమావేశం

◆ దిశ నిర్దేశం చేయనున్న మల్లికార్జున ఖర్గే,రాహుల్ గాంధీ ◆ షేక్ సైదా అధికార ప్రతి నిధి అధ్యక్షులు ప్రకాశం జిల్లా



**చీమకుర్తి, మార్చి 24 (నవభూమి)** ఈ నెల 27వ తేదీ ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమావేశం జరగనున్నట్లు ఈ సమావేశంలో పార్టీ సమస్త గత నిర్మాణంపై, భవిష్యత్తు కార్యాచరణ పై ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ తదితర జాతీయ నాయకులు పాల్గొని దిశ నిర్దేశం చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు చీమకుర్తి పట్నంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీసీసీ చీఫ్ %వా% షర్మిలారెడ్డి నాయకత్వంలో నూతనంగా ఎన్నికైన జిల్లా మరియు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హాజరు కానున్న ఈ సమావేశంలో సంస్థాగత నిర్మాణం భవిష్యత్ కార్యాచరణ పై సమగ్ర మైన చర్చ జరుగుతుందని ,దేశవ్యాప్తంగా పార్టీ బలోపేతానికి అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునర్ వైభవానికి ఈ సమావేశం ఒక మైలురాయిగా నిలబడు తుందని షేక్ సైదా అన్నారు. రాష్ట్రం నుండి ఈ సమావేశానికి హాజరయ్యేందుకు జిల్లా అధ్యక్షులు, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సన్నద్ధమవుతు న్నారని గతంలో ఎన్నడూ లేని విధంగా మొట్టమొదటిసారిగా జిల్లా మరియు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను దేశ రాజధాని ఢిల్లీకి పిలిపించి నూతనంగా నిర్మాణం చేసిన ఎఐసిసి కార్యాలయం ఇందిరా భవన్లో ఈ సమావేశం నిర్వహిస్తు న్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి హాజరయ్యే జిల్లా మరియు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాన్న ఈనెల 27 తేదీ మధ్యాహ్నం 1.గంట కల్లా ఏఐసిసి కార్యాలయంలో హాజరుకావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తుమ్మల సుబ్బారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రవి, చీమకుర్తి మండల పార్టీ అధ్యక్షుడు వేల్పుల వెంకటేశ్వర్లు, చీమకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ రోడ్లతోనే సమస్యలకు చెక్

**తణుకు-నవభూమి** తణుకు పట్టణంలో నిత్యం రద్దీగా ఉండే ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలంటే ప్రత్యామ్నాయ రోడ్లను అభివృద్ధి చేయడమే శరణ్యంగా కనిపిస్తుంది. పట్టణంలోని ఎక్కడకు వెళ్లాలన్నా ప్రధానంగా రాకపోకలు చేసేది రాష్ట్రపతి రోడ్డు ఒక్కటే. ఆ రోడ్డు ఉదయం, సాయంత్రం చాలా రద్దీగా ఉంటుంది. వందల సంఖ్యలో కార్లు, మోటారు వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ రోడ్డులో తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. తణకు పరిసరల ప్రాంతాల పరిధిలో ఉన్న వారు పలు పనులపై వచ్చే వాహనాలతో పాటు స్కూళ్లు, కాలేజీలకు చెందిన బస్సుల తాకిడి ఎక్కువే. పట్టణంలో నిత్యం 80 వేల మంది విద్య, వైద్య, వ్యాపార అవసరాల కోసం రాకపోకలు సాగిస్తుంటారు. రాష్ట్రపతి రోడ్డు, వేల్పూరు రోడ్డు, స్త్రీ సమాజం రోడ్డు, డీఎల్‌కే రోడ్డు, పెరవలి, తాడేపల్లిగూడెం, ఇరగవరం రోడ్లతో పాటు భీమవరం జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు రాష్ట్రపతి రోడ్డు మీదుగానే ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ఈ రోడ్డు ఒకటే కావడం వల్ల ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా ఇబ్బందులు తప్పడం లేదు. 2014%-%19 సంవత్సరంలో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, రాష్ట్రపతి రోడ్డు, వేల్పూరు రోడ్డు విస్తరణ చేసి కాస్తంత ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు.

## మేకడోణ గ్రామ సమీపంలో ఎల్ఎల్సీలోకి దూసుకెళ్లిన ట్రాక్టర్



**పెద్దకడబూరు మార్చి 24 (నవభూమి) :** పెద్దకడబూరు మండల పరిధిలోని మేకడోణ గ్రామ సమీపంలో సోమవారం ట్రాక్టర్ అదుపు తప్పి ఎల్ఎల్సీలోకి దూసుకెళ్లింది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి పక్కకు ఎగిరి రావడంతో ప్రమాదం తప్పింది. వాహనదారుడి వివరాల మేరకు మేకడోణ గ్రామానికి చెందిన ట్రాక్టర్ పెద్దతుంబళం వైపు వెళుతుండగా అదుపు తప్పి ఎల్ఎల్సీలోకిదూసుకెళ్లి బోల్తా పడింది. ఆ సమయంలో ట్రాక్టర్పై ఎవరూ లేక పోవడంతో ఎలాంటి ప్రాణాపాయం ప్రమాదం జరగలేదు. ఇలాంటి ప్రమాదం జరగకపోవడంతో గ్రామస్తులంతా ఊపిరి పీల్చుకున్నారు.

## కలెక్టర్‌గారూ తాగేందుకు గుక్కెడు నీళ్లు ఇప్పించడం మహాప్రభో మహిళల అక్రందన



**అమలాపురం మార్చి 24..( నవభూమిప్రతినిధి) :** అంబెద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మహిళలు త్రాగు నీటి కోసం సోమవారం ధర్నా చేపట్టారు. ఎన్నోఏళ్లుగామంచినీళ్లు లేక ఇబ్బందులు పడుతున్న ప్పటికి అధికారులు పట్టించుకో కుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపిస్తు అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి గ్రామానికి చెందిన పరపేట గ్రామస్తులు స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. వన్నె చింతలపూడి గ్రామంలో ఒక వాటర్ ట్యాంక్ నుండి ఎక్కువ జనాభా ఉన్న 5 పేటలకు నీళ్లు ఇవ్వడం తో పరపేట ప్రజలకు నీళ్లు అందే పరిస్థితిలేదని వారు ఆరోపించారు. మంచినీళ్లు కోసం రెండు కిలోమీటర్లు దూరం వెళ్లి తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందని వారి పడే బాధను వ్యక్తంచేసారు. గత సంవత్సరం పరపేట లో నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి వాటర్ ట్యాంక్ పనులు వేగవంతం గా జరిగాయని చివరిదశలో ట్యాంక్ పూర్తి అయిన సరే ప్రారంభోత్సవానికి నోచుకోని పరిస్థితి ఏర్ప డిందని వాపోయారు. మంచినీటి కష్టాలు కలెక్టర్ కార్యాల యంలో అధికారులకు ఆ గ్రామ ప్రజలు వివరించారు. ఇప్పటికైనా అధికారులు దయతలచి వాటర్ ట్యాంక్ ప్రారంభం చేయాలని వేసకాలం ప్రారంభం అవ్వడంతో మంచినీటి కష్టాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున గ్రామములో ఉన్న మహిళలంతా నూతన వాటర్ ట్యాంకు దగ్గర ఆందోళన చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరమట దుర్గా భవాని,సీత మహాలక్ష్మి విజయలక్ష్మి,కృష్ణ వేణి, వెగ్రమ్మ, చింతలమ్మా, సుందరి వేణి,చీకురుమెల్లి శ్రీదేవి,సకిలే అరుణ తదితరులు పాల్లోన్నారు.


## సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం

### బెట్టింగ్ యాప్లతో అప్రమత్తంగా ఉండండి ఎస్ఐపి నిరంజన్ రెడ్డి వెల్లడి



**పెద్దకడబూరు మార్చి 24 (నవభూమి) :** పెద్దకడబూరు మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో సోమవారం సైబర్ మోసాలపై గ్రామస్థులకు ఎస్ఐ పి నిరంజన్ రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ బెట్టింగుల యాప్లతో జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. అలాగే రోడ్డు ప్రమాదాలపై జాగ్రత్తలు వహించాలని కోరారు. ఐపీఎల్ జరుగుతున్న నేపథ్యంలో బెట్టింగులకు దూరంగా ఉండాలన్నారు. ఇప్పటికే బెట్టింగ్లకు పాల్పడుతున్న కొంతమంది టీవీ యాక్టర్ లపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మీరు అలా చేయకుండా మీ కుటుంబాలతో ఉన్న దాంట్లోనే సంతృప్తిగా జీవించాలని మీ కుటుంబంతో సంతోషంగా ఉండాలని తెలిపారు.

## ప్రజా సమస్య పరిష్కార వేదికకు 8 వినతులు



**సీతారామపురం మార్చి 24 (నవభూమి) :** సీతారామపురం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ అధికారి పివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజల నుండి 8 అర్జీలను స్వీకరించామన్నారు. అనంతరం వారికి రసీదులను అందజేశామని అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి భాస్కర్, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధేయవాది కృష్ణభారతి మృతి



**తాడేపల్లిగూడెం-నవభూమి** తాడేపల్లిగూడెంకు చెందిన గాంధేయవాది పసల కృష్ణభారతి (92) హైదరాబాద్‌లోని సోదరి నివాసం వద్ద అనారోగ్యంతో ఆదివారం మృతి చెందా రు. ఆమె తండ్రి పసల కృష్ణమూర్తి, తల్లి అంజలక్ష్మి స్వాతంత్ర పోరాటంలో కీలకంగా వ్యవహరించారు. వారిని బ్రిటిష్ ప్రభుత్వం జైలుకు పంపడంతో కృష్ణ భారతి కారాగాంలోనే జన్మించారు. కృష్ణభారతి మొద టి నుంచి గాంధేయ వాదిగానే జీవించారు. వివాహం కూడా చేసుకోకుండా గాంధేయ జీవితం గడిపారు. కృష్ణభారతిని 2022లో భీమవరంలో అల్లూరి సీతారా మరాజు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ ప్రత్యేకంగా ఆహ్వానించి పాదాభివందనం చేసి సత్కరించారు. ఆమె మృతితో తాడేపల్లిగూడెంలో విషాద చాయలు అలముకున్నాయి.కృష్ణభారతి సేవలు మరువలేంస్వాతంత్ర్య పోరాట చరిత్రకు ఆనవాలు చెందిన కృష్ణభారతి. ఆ మృతి కలచివేసింది. ఆమె సేవలు మరువలేం. ఆమె కుటుంబం స్వాతంత్ర పోరాటంలో ఎన్నో త్యాగాలు చేశారు. స్వాతంత్య ఉద్యమానికి ఆనవాలుగా ఉన్న చిట్టచివరి మహిళగా ఆమె లేని లోటు తీర్చలేనిది.బొలిశెట్టి శ్రీనివాస్, ఎమ్మెల్యేఆమె జీవితం స్ఫూర్తిదాయకంకృష్ణభారతి గాంధేయవాదిగా అతి నిరాడంరంగా జీవించారు. ఆమె జీవితం మాకు స్ఫూర్తిదాయకం. పేద విద్యార్థు ల చదువుకు ఆమె ఎంతగానో తోడ్పాడ్డారు.

## కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన

### రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్





**ముప్పవరం, మార్చి 24 (నవభూమి) :** కొండమంజులూరు గ్రామంలో చిలుకూరి రంగయ్య ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించగా నేడు దశదిన కార్యక్రమం సందర్భంగా హాజరై రంగయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముప్పవరం గ్రామంలో ఇటీవలే కూలి పనుల నిమిత్తం పొలం వెళుతున్న ఆటో ప్రమాదవశాత్తు బోల్తాపడి గాయాలపాలైన చింతల లక్ష్మమ్మా, వలపర్ల భారతి, పాలపర్తి సుభాషిణి లను వారి నివాసాలకు వెళ్లి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని వారిని పరామర్శించారు.అదేవిధంగా ప్రమాదంలో మరణించిన షేఖ్ ఆశ్రీబూన్ ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముప్పవరంలోనే వినుకొండ భాస్కరరావు ఇటీవలే గుండె సమస్యతో మరణించగా ఈరోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి భాస్కరరావు మృతి పట్ల సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సిబ్బందికి అవార్డులు

**సీతారామపురం మార్చి 24 నవభూమి :** సీతారామపురం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాది గ్రస్తులకు అందించిన సేవలకు గాను ఉత్తమ సేవ పురస్కారాలు అందుకున్నారు. సోమవారం నెల్లూరు జిల్లా క్షయ నియంత్రణ అధికారి షేక్ ఖాదర్ వలి చేతుల మీదుగా ఎం పి హెచ్ ఈ ఓ మజీద్, ఏఎన్ఎం ఎం. సుహాసిని, ఎం ఎల్ హెచ్ పి ఓ.వెంకటేశ్వర్లు, ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు.

## బాపట్ల కలెక్టరేట్లో చిన్న బిడ్డలకు తల్లులు పాలిచ్చు గది ప్రారంభం



**బాపట్ల - నవభూమి** : కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన చిన్న బిడ్డలకు తల్లులు పాలిచ్చు గదిని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి సోమవారం ప్రారంభించారు.ఏద్కైనా పనుల నిమిత్తం కలెక్టరేట్‌కు వచ్చే మహిళలకు ఇది ఎంతో సౌకర్యంగా ఉంటుందని చెప్పారు.మహిళలు పని ప్రదేశాలలో చిన్న బిడ్డలకు తల్లులు పాలిచ్చు గది తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు.మహిళలు,చిన్నారుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు.ప్రభుత్వ,ప్రైవేటు రంగాలు,ఇతర పని ప్రాంతాలలోనూ ఇలాంటి గదులు ఏర్పాటు చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ పీడీ డి.రాధా మాధవి,వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ,సిడిపివోలు,డిసిపిఓ పురుషోత్తం,అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి

**బాపట్ల - నవభూమి:** అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్‌డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు.తమ సమస్యలను వెల్లబుచ్చుకోవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని,వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు.వారి సమస్యలను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలన్నారు.అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కుటుంబ కలహాలు,అత్తారింటి వేధింపులు,ఆస్థి తగాదాలు,భూ వివాదాలు,ఆర్థిక లావాదేవీ మోసాలు,ఇతర పలు సమస్యలతో మొత్తం 48 మంది అర్జీలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ జగదీష్ నాయక్,పిజిఆర్ఎస్ సెల్ ఎస్.ఐ శ్రీనివాసరావు,ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# జీవనోపాధి సబ్సిడీ రుణాలు అందజేత



**బాపట్ల - నవభూమి :** స్థానిక పంచాయతీలో జరిగిన గ్రామ సభలో ప్రధానమంత్రి అనుచిత జాతి అభ్యుదయ యోజన పథకం తాలూకు రూ.5 లక్షల రూపాయల జీవనోపాది సబ్సిడీ రుణాలను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ హాజరై మాట్లాడుతూ ఏపీ షెడ్యూల్ కాస్ట్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రధానమంత్రి అనుచిత జాతి అభ్యుదయ యోజన పథకం ప్రభుత్వ అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా వెనుకబడిన మహిళా సంఘాల్లోని ఎస్సీ కుటుంబాలకు జీవనోపాధిని మెరుగుపరుస్తుందన్నారు.కుటుంబ ఆదాయం నెలకు రూ.10000 మించే విధంగా ప్రోత్స హించి ప్రతి మహిళా లక్షాధికారిని చేయడమే ప్రధాన లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాన ధ్యేయమని ఈ పథకం 50శాతం సబ్సిడీ ద్వారా చిల్లర కొట్టు నిమిత్తం లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు.రూ. 50000 ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రూ.40,000 రాష్ట్రీయ పేదరిక నిర్మూలన సంస్థ నుండి ఉన్నతి నుంచి రుణం గాను రూ. 10000 లబ్దిదారుని మార్జిన్ మనీ ద్వారా ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. రుణంతో సరిపెట్టుకోకుండా వీరు తయారు చేసిన వస్తువులను ఓఎన్డిసి యాప్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా అమ్ముకునే విధంగా ప్రభుత్వం మల్టీ మిలియన్ కంపెనీలతో మహిళా దినోత్సవం రోజు అగ్రిమెంట్ చేసుకుందని ప్రతి మహిళను పారిశ్రామికంగా వ్యాపార రంగాల్లో ముందుండే విధంగా చూడటమే ముఖ్యమన్నారు.లబ్ధిదారులకు శిక్షణ,రుణ వసతులు కల్పిస్తుందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల నుంచి పుచ్చుకొని లక్షాధి కారికావాలనే ప్రభుత్వకల నిజం చేయాలని వివరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి,గ్రామ సర్పంచ్ నక్కా లలితకుమారి,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష,ఏపూరి భూపతిరావు,పార్లమెంటు బూత్ నెంబర్ నక్కల వెంకటస్వామి రామరాజు,చిలక సురేంద్ర గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ బాజీ,ఏపిఎం శ్రీనివాసరెడ్డి,సీసీలు శివ కోటేశ్వరావు,రాఘవ వివోఎల్ షాలిని,శ్రీలక్ష్మి మేరికముల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు



**బాపట్ల-నవభూమి :** క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని,వారిపై రౌడీ షీట్స్ తెరవడానికి కూడా వెనుకాడబోమని సోమవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు.బెట్టింగ్ అనేది యువత భవిష్యత్తును ఏ విధంగా ప్రభావితం చేస్తుంది, దాని వలన కలిగే అనర్థాలు,ఎదురయ్యే ఆర్థికపరమైన సమస్యల గురించి విద్యార్థులకు,యువతకు విస్తృత అవగాహన కల్పించవలసిన అవసరం ఉందన్నారు.గతంలో బెట్టింగ్‌లకు పాల్పడిన వారిని,పాల్పడడానికి అవకాశం ఉన్నవారిని గుర్తించి వారు మరల బెట్టింగ్ జోలికి వెళ్లకుండా బైండోవర్ చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆన్ లైన్‌లో రోజుకొక రకమైన బెట్టింగ్ యాప్‌లు అందుబాటులోకి వస్తున్నాయన్నారు.వివిధ ఆఫర్స్‌తో బెట్టింగ్ ఫ్రీ అంటూ యువతను ఆకర్షించి వారి జీవితాన్ని నాశనం చేస్తున్నాయన్నారు.ఒకసారి ఆడి చూద్దాం అని సరదాగా మొదలుపెట్టి వీటి బారిన పడిన యువకులు బయటికి రావడమనేది కష్టతరమైన విషయమన్నారు.ఈ బెట్టింగ్స్‌కి అలవాటు పడ్డ వాళ్ళు అప్పుల పాలు కావడమే కాకుండా చేసిన అప్పులు తీర్చలేక చివరకు ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆన్లైన్ బెట్టింగ్‌పై నిఘా ఉంచామన్నారు.బెట్టింగ్ ముఠాలు రేపల్లె,చీరాల,అద్దంకి వంటి మరికొన్ని ప్రదేశాలలో వారి కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉందన్నారు.దానికి అనుగుణంగా గతంలో బెట్టింగ్‌లు నిర్వహిస్తూ వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన 39 మంది కదలికలు నిశితంగా గమనిస్తున్నామన్నారు.చీరాల 1 టౌన్‌లో రెండు కేసులలో 11 మంది,రేపల్లె టౌన్‌లో ముగ్గురు,వేమూరు పోలీస్ స్టేషన్‌లో 6 గురు,కొల్లూరు పోలీస్‌లో ఒకరు,చీరాల టూ టౌన్‌లో ఒకరు,వేటపాలెంలో 9 మంది, అద్దంకిలో 8 మందిని గతంలో అరెస్ట్ చేయడం జరిగిం దన్నారు. కొత్తగా ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడే అవకాశం ఉన్న వారిపై నిఘా ఉంచామ న్నారు.బెట్టింగ్ కార్యక లాపాలను కట్టడి చేసేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలను సిద్ధం చేశామన్నారు.ఐపీఎల్‌లో క్రికెట్ బెట్టింగ్‌లు పెట్టడం,చట్ట విరుద్ధమైన ఆటలు ఆడటం నేరమన్నారు.అలాంటి వాటికి పాల్పడిన వాళ్లు,వాటిని నిర్వహిస్తున్న వాళ్లు,చివరకు వాటిని ప్రోత్సహిస్తున్న వాళ్లు సైతం చట్టపరమైన శిక్ష అనుభవించక తప్పదన్నారు.అటువంటి వారిపై రౌడీ షీట్స్ తెరవడానికి కూడా వెనుకాడబోమని ఎస్పీ హెచ్చరించారు.యువత బెట్టింగ్‌లకు దూరంగా ఉంటూ తమ ఉజ్వల భవిష్యత్తులో నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.క్రికెట్ బెట్టింగ్‌లను కట్టడి చేసేందుకు పోలీస్ శాఖ పరంగా చర్యలు తీసుకుంటున్నామని, స్థానిక ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు.ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్, క్రికెట్ బెట్టింగ్స్‌లకు పాల్పడినా,వాటిని నిర్వహిస్తున్నా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు (లేదా) టోల్ ఫ్రీ నెంబర్లు 100/112లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ తెలిపారు.

### జిల్లా కలెక్టర్ ప్రజలకు న్యాయం చెయ్యకపోతే . .

# ప్రజలు న్యాయం కోసం ఎక్కడికి వెళ్ళాలి


◆ నిద్ర మత్తులో రెవెన్యూ అధికారులు ◆ జిల్లా కలెక్టరుకు తెలిపిన ఫలితం శూన్యం ◆ అధికారుల నిర్లక్ష్యం..భూ దారులకు వరం ◆ ప్రజల కు న్యాయం చేసేది ఎవరు..ఎందుకింత నిర్లక్ష్యం...





**కాశినాయన మార్చి 24 ( నవభూమి ) :**కాసినాయన మండలంలోని గొంటువారిపల్లె గ్రామములో సర్వే నెంబర్ 171-1,174-1లో సుమారు 12 ఎకరాల వాగు పోరంబోకు భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకొని చుట్టూ ముళ్ళకంచె వేసుకున్నారని, తమ పట్టా భూములకు ఉన్న దారులను కూడా ఆక్రమించుకొని దౌర్జనానికి పాల్పడుతున్నరని మండలంలోని గొంటువారిపల్లి గ్రామానికి చెందిన బాబు హుస్సేన్ ఆరోపించారు. ఈ విషయంపై అనేకసార్లు కాసినాయనతహసీల్దార్ కు బద్వేల్ డివిజన్ అధికారి కి మా బాధను వక్తపరచిన, మాకు న్యాయం చెయ్యండి అని 2 సంవత్సరాలుగా కూలి, నాలి ఎగ్గొట్టి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా, తిరిగి మొరపెట్టుకున్న మాకు న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అవినీతి ఆక్రమణ ను బయటపెట్టిన కారణం గా భూ ఆక్రమణదారులు బాబుహుస్సేన్ పొలంలో పండిస్తున్న ఎండు మిర్చిని నాశనం చేయాలన్న దురుద్దేశంతో ,వారి పొలానికి నీరు అందకుండా చెయ్యాలనే దుర్బుద్ధితో వారి పైపులను సైతం పగలగొట్టారని బాధితుడు తెలిపారు . ఇప్పటికే మిర్చి పంటకు రూ , ఒక లక్ష పైనే పెట్టుబడి పెట్టామని, పొలానికి నీరు రాకపోవడం తో పూర్తిగా ఎండిపోయి, పెట్టిన పెట్టుబడి కూడా చేతికందే పరిస్థితి కూడా లేదని వాపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలి అని కోరారు. ఈ విషయం పై ఇటీవల జిల్లాకలెక్టర్ శ్రీధర్ చెరుకూరి జ్యోతిక్షేత్ర సందర్శనకు వచ్చినప్పుడు మాకు న్యాయం చెయ్యండని విన్నవించుకొన్నమన్నారు. జిల్లా కలెక్టర్ ఇంతవరకు ఈ సమస్య పై ఎలాంటి చర్యలు కానీ, ఎలాంటి స్పందన కానీ ,మాకు ఎలాంటి న్యాయం చేయలేదన్నారు.కింది స్థాయి అధికారులు న్యాయం చెయ్యక పోతే జిల్లాకలెక్టర్ దగ్గర న్యాయం జరుగుతుందేమో అనుకుంటే అక్కడ ఫలితం లంచకపోతే మేము ఎక్కడికి పోవాలి ... !మాకు న్యాయం ఎవరు చేస్తారు. అని బాబు హుస్సేన్ ఆవేదన వ్యక్త పరిచారు .తక్షణమే సంబంధిత అధికారులు భూ ఆక్రమాదారులపై కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.

# చేనేత ముడి సరుకుపై జీఎస్టీ తొలగించాలి



**అనంతపురం మార్చి 24 నవభూమి :**అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కేంద్ర అదనపు కార్యదర్శి రోహిత్ కంసాల్, హస్తకళల అభివృద్ధి కమిషనర్ అమృత రాజ్, చేనేత అభివృద్ధి కమిషనర్ శ్రీమతి మ. బీనాలను కలుసుకుని, రాష్ట్రంలో, చేనేత, హస్తకళ రంగాల అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా గుంతకల్ స్పిన్నింగ్ మిల్లు పునరుద్ధరణపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. 1991 నుంచి మూసివేయబడిన ఈ మిల్లును మళ్లీ ప్రారంభించేందుకు పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ మోడల్, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, పారిశ్రామిక పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని కేంద్రాన్ని అభ్యర్థించారు. ఈ మిల్లును తిరిగి ప్రారంభిస్తే స్థానికంగా ఉద్యోగ అవకాశాలు పెరిగి, ఆర్థికవ్యవస్థమెరుగవుతుందని పేర్కొన్నారు. అలాగే, టెక్స్టైల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ స్కీం కింద హిందూపురం వ్యాపార్ అపారెల్ పార్క్, తారకేశ్వర టెక్స్టైల్ పార్క్, గుంటూరు టెక్స్టైల్ పార్క్ లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల గురించి వివరాలు కోరారు. రాష్ట్రానికి కేంద్రం అందించే నిధులు త్వరగా విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా పారిశ్రామిక అభివృద్ధి సాధ్యమవుతుందని, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని అన్నారు. అదే విధంగా, అమరావతిలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. ధర్మవరం, మంగళగిరి, వెంకటగిరి, ఉప్పాడ వంటి ప్రముఖ చేనేత కేంద్రాలు ఉన్నప్పటికీ, ఇప్పటి వరకు రాష్ట్రంలో క్యాంపస్ లేదు. ఈ కారణంగా, అమరావతిలో ఒక ప్రత్యేక క్యాంపస్ ఏర్పాటు చేయాలని కోరారు. తదుపరి, నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన అనేక ప్రతిపాదనలు కేంద్రానికి సమర్పించారు. ముఖ్యంగా, సంప్రదాయ చేనేతల కోసం ఆధునిక మగ్గాల ఏర్పాటు, చిన్న చేనేత క్లస్టర్ల అభివృద్ధి, అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణానికి కేంద్రం నుండి నిధుల కేటాయింపు కోరారు. అనంతపురం జిల్లాలో అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో క్లస్టర్లు ఏర్పాటు చేయాలని ,విలేజ్ మరియు అర్బన్ హట్లు ను ఏర్పాటు చేసి హస్తకళలను అభివృద్ధి పరచాలని కోరారు.ఈ సమావేశంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని కొత్త టెక్స్టైల్ పథకాలు మంజూరు చేయాలనిలి, ఇప్పటికే ఆమోదితమైన ప్రాజెక్టుల నిధులు త్వరగా విడుదల చేసి, పనులు వేగంగా పూర్తి చేయాలని కేంద్ర మంత్రిత్వశాఖను కోరారు.

## ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన



**దెందులూరు మార్చి 24 నవభూమి :**ఉప రవాణా కమిషనరు షేక్ కరీమ్ ఆదేశాల మేరకు సోమవారం కలపర్రు టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీ అధికారులు ద్విచక్ర వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. హెల్మెట్లు ధరించి ద్విచక్ర వాహన నడపడం వలన ఉపయోగాలను మరియు డ్రైవింగ్ లైసెన్స్ ప్రయోజనాలను తెలియచేశారు. వాహన భీమా ఎప్పటికప్పుడు చేయించుకోవాలని తెలిపారు. ట్రిపుల్ డ్రైవింగ్, మద్యం సేవించి, చరవాణి మాట్లాడుతూ, అతివేగముతో మరియు నిర్లక్ష్యముగా వాహనాన్ని నడపవద్దని వాహన తనిఖీ అధికారి రమేష్ బాబు వాహనచోదకులకు సూచించారు, అటువంటి వారిపై భారీ జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు.మోటారు సైకిల్ మరియు స్కూటర్లను నడిపే వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, లేనిఎడల వేయి రూపాయల జరిమాన విధించడముతో పాటుగా డ్రైవింగ్ లైసెన్సు ను 3 నెలలు సస్పెండ్ చేస్తామన్నారు. రహదారి ప్రమాదాల్లో ద్విచక్ర వాహనదారులే అధికశాతం మరణిస్తున్నారని, హెల్మెట్ ను ధరించడం ద్వారా ప్రాణం నష్టం జరగకుండా నివారించగలుగుతామని ఆయన అన్నారు. రహదారి భద్రతా నియమాలను ప్రతిఒక్కరు విధిగా పాటించిన నాడే మరణాలను తగ్గించగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమములో వాహన తనిఖీ అధికారులు రమేష్ బాబు, జగదీష్ బాబు, ప్రజ్ఞ పాల్గొన్నారు.

## సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులపై శిక్షణ



**బాపట్ల - నవభూమి :** నేటి ఆధునిక వ్యవసాయంలో రసాయన ఎరువుల వాడకం ఎక్కువైందని మృతిక శాస్త్ర ప్రొఫెసర్ అండ్ హెడ్ డాక్టర్ ఎం.లతా తెలిపారు.బాపట్ల వ్యవసాయ కళాశాలలోని మృతిక శాస్త్ర విభాగం వారు ఐ కార్ ఎస్ఎస్సి సబ్ ప్లాన్ సహకారంతో సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమగ్ర పోషక యాజమాన్యంలో కలిగి ఉన్న ముఖ్యమైన ఐదు పద్ధతులను రైతులకు వివరించారు.నేల సూక్ష్మజీవులు,భూసార పరీక్ష,సేంద్రియ ఎరువులు,వాన పాముల ఎరువులు, వేప పిట్టు,పశువుల ఎరువుల యొక్క ప్రాముఖ్యతను తెలిపారు.గ్రీన్ రెవల్యూషన్ తర్వాత పెరిగిన హైబ్రిడ్ వెరైటీల వాడకం గురించి తెలిపారు. సమగ్ర పోషక యాజమాన్యం ద్వారా పర్యావరణాన్ని నేల సారవంతాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు.వర్మీ కంపోస్ట్‌లోని వానపాముల యొక్క ప్రాముఖ్యతను,వర్మి కంపోస్ట్ వలన భూమికి కలిగే ప్రయోజనాలను రైతులకు క్లుప్తంగా విశ్లేషించారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆర్థిక శాస్త్రం విభాగం నుంచి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కే.సుశీల,మృతిక శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ హేమా,వానపాము తయారీ విభాగము ఈఎల్‌పి విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలు రేటూరు,కాకుమాను,ములపాలెం నుంచి దాదాపుగా 37 మంది ఎస్సీ,ఎస్టీ రైతులు పాల్గొని విజయవంతం చేశారు.

## దోమల రహిత బాపట్లగా చేయటమే లక్ష్యం


### ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ





**బాపట్ల-నవభూమి :** బాపట్ల పురపాలక సంఘం నూతనంగా కొనుగోలు చేసిన బుల్ కంపెనీకి చెందిన బుల్ డోజర్,3 ట్రాక్టర్లను ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల పట్టణాన్ని దోమల రహిత మున్సిపాలిటీగా తయారు చేస్తామన్నారు.ప్లాస్టిక్ రహిత బాపట్లగా తయారు చేసుకోవడానికి ఎంతో కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు.ప్లాస్టిక్ వ్యాపారం చేసే వ్యాపారస్తుల ఇక మీద కూడాను ప్లాస్టిక్ అమ్మకాలు చేస్తే సహించేది లేదన్నారు.ఒక సుందర బాపట్ల,ఒక దోమల రహిత బాపట్ల,ఒక ఆహ్లాదకరమైన బాపట్లను తయారు చేసుకోవడానికి ముందుకు వెళతామన్నారు.రాబోయే రోజుల్లో ఒక మంచి బాపట్ల తయారు చేయాలని ఒక దృఢమైన సంకల్పంతో పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి,మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి,తెలుగుదేశంపార్టీ నాయకులు మందపాటి అంద్రేయ,ఆడే వంశీ,నాయకులు,కార్యకర్తలు,పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాయి బాబా ఆలయ నిర్మాణానికి 50 వేలు విరాళం



**మాడుగుల మార్చి 24 నవభూమి** :మాడుగుల : మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ నిర్మాణానికి రూ.50 వేలు విరాళం భక్తులు అందించారు.గ్రామానికి చెందిన గుమ్మాల నాయుడు లోవ లక్ష్మి దంపతులు ఆలయ నిర్మాణానికి రూ.50 వేలు విరాళం గా గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవ రావు ద్వారా కమిటీ ప్రతినిధులకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పడాల చిట్టి బాబు , పడాల అప్పల నాయుడు , పడాల సత్యనారాయణ , పడాల లక్ష్మణ రావు , శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంపై ప్రత్యేక శ్రద్ధ

**బాపట్ల – నవభూమి :** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని,వివిధ పథకాలను ప్రవేశపెడుతూ అన్నదాతలకు అండగా నిలుస్తుందని సెంటర్ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్ డైరెక్టర్ డాక్టర్ జివి రామాంజనేయులు అన్నారు.బాపట్ల వ్యవసాయ కళాశాలలో వ్యవసాయ ఆర్థిక శాస్త్ర విభాగంచే నిర్వహించబడిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయం,వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికై చేపట్టిన విధానాలు వివరించారు.విద్యార్థులు ప్రభుత్వ విధానాల పట్ల స్పష్టమైన అవగాహన కలిగివుండాలన్నారు. హైదరాబాద్,ఆంధ్ర ప్రదేశ్ మార్కెఫెడ్ జనరల్ మేనేజర్ సిహెచ్ శ్రీనివాసరావు మార్కెఫెడ్ రంగం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు.డైరీ, ఫిషరీస్ వంటి వ్యవసాయ అనుబంధ రంగాల అభువృద్ధికై ప్రభుత్వ నూతన విధానాలను కూలంకషంగా వివరించారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూనరాణి,ఆర్థిక శాస్త్ర విభాగ ప్రొఫెసర్లు డాక్టర్ కెయస్ పాల్,డాక్టర్ యస్.హైమ జ్యోతి,డాక్టర్ కె.సుశీల,డాక్టర్ బి.అపర్ణ, డాక్టర్ వి.సీతారాంబాబు,200 మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారు.

## మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వేగేశన





**బాపట్ల – నవభూమి :** మన వార్డు మన ఎమ్మెల్యే నూతన కార్యక్రమానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ శ్రీకారం చుట్టారు.పట్టణంలోని రైలుపేట 5వ వార్డులో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పర్యటించారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి వివిధ సమస్యలు తెలియజేశారు.తక్షణమే సమస్యల పరిష్కారం కొరకు తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి,మందపాటి ఆంధ్రేయ,ఆడే వంశీ,వివిద అధికారులు,తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే పర్యటనలో నిరుపేద కొత్తగర్ల నాగరత్తమ్మ మంచి నీటి సమస్యపై తీవ్ర ఇబ్బంది పడుతున్నానని ఎమ్మెల్యే వద్ద విన్నవించగా వెను వెంటనే మంచినీటి కుళాయి నిమిత్తం మున్సిపాలిటీ వారికి చెల్లించాల్సిన రుసుమును ఎమ్మెల్యే తన సొంత నిధులు చెల్లించి తక్షణమేకి మంచినీటి కుళాయి ఏర్పాటు చేయడం జరిగింది.కొత్తగర్ల నాగరత్తమ్మ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మకి ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార మార్గం చూపాలి

**జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి**



**బాపట్ల – నవభూమి :** పీజీఆర్ఎస్‌లో నమోద్కెన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.పిజిఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది.ప్రజల నుంచి 170 అర్జీలు రాగా తన పరిధిలోని వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చూపారు.కొన్నిటిని పరిశీలన,మరికొన్నిటిని విచారణకు ఆదేశించారు తన పరిధిలో లేని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధిత ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంపై అవగాహన ర్యాలీ..




**సీతారామపురం మార్చి 24 (నవభూమి):** సీతారామపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని సోమవారం డాక్టర్ ఏ స్వప్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధి అనేది అంటువ్యాధి కాదని, ఒకరి నుండి మరొకరికి దగ్గు ద్వారా తుంపర్లల్లో గాలి ద్వారా వ్యాపిస్తుంది అన్నారు. దగ్గు విపరీతంగా ఉన్నప్పుడు రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం రావడం బరువు తగ్గడం వంటి లక్షణాలు క్షయ వ్యాధి (టీబీ)లక్షణాలని తెలియజేశారు. టీబీ లక్షణాలు ఉన్న వారికి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించి, ఆరు నెలలపాటు మందులు ఉచితంగా సరఫరా చేయబడుతుందని తెలిపారు. ప్రజలందరూ వైద్య సిబ్బందితో సహకరించి ఈ క్షయ వ్యాధిని 2025 నాటికి పూర్తిస్థాయిలో నిర్మూలన చేయడమే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ స్వప్న తో పాటు ఏఎన్ఎంలు ఆశాలు తదితరులు ఉన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన టిప్పర్ లారీ

**ఐదుగురికి గాయాలు**



**మాడుగుల మార్చి 24 నవ భూమి :**మాడుగుల : మండలంలోని గాదిరాయి గ్రామంలో ఆదివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.ఈ ప్రమాదం లో ఐదుగురికి గాయాలు అయ్యాయి.వారు అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు.ఈ ప్రమాదం పై ఎస్ఐ నారాయణ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఆయన చెప్పిన వివరాల ప్రకారం ఆదివారం ఘాటి రోడ్ నుంచి గాదిరాయి వైపు వెళ్లే ట్రాలీ లారీ డ్రైవర్ పాలకపాటి పవన్ కుమార్ లారీ అజాగ్రత్త గా నడపటం వలన ఈ ప్రమాదం చోటు చేసుకుంది అని అన్నారు. నిర్లక్ష్యం గా నడపటం వలన ఎదురుగా వస్తున్న మూడు ద్విచక్ర వాహనాలను డీ కొట్టడం తో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు.

# అధైర్య పడకండి.. అండగా ఉంటాం

◆ పంట నష్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం..◆ రైతులకు ఖచ్చితంగా న్యాయం చేస్తాం◆ ప్రభుత్వం మీ వెంట ఉంటుంది.. దయచేసి రైతులు ఆత్మహత్యలు చేసుకోకూడదు



**అనంతపురం బ్యూరో మార్చి 24 : నవభూమి :**అధైర్య పడకండి.. అండగా ఉంటామని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి శ ఎస్.సవిత రైతులకు భరోసా ఇచ్చారు.సోమవారం సాయంత్రం యల్లనూరు మండలం గొడ్డుమర్రి గ్రామ పంచాయతీ పరిధిలోని రైతు క్రిష్ణంనాయుడు పొలంలో, నీర్జాంపల్లి గ్రామ పరిధిలో రైతు జిక్కా శంకర్ పొలంలో అకాల వర్షానికి నెలకొరిగిన అరటి పంటలను సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణశ్రీ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి మంత్రి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ ఇది చాలా బాధాకరమైన విషయం అని, ప్రకృతి విపత్తుకు అందరూ చింతిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు, మంత్రులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నారని, స్వయంగా మీరే వెళ్లి పరిశీలించి నివేదిక అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి మమ్మల్ని ఆదేశించారన్నారు. క్షేత్రస్థాయిలో చూసుకుంటే చాలా దారుణమైన పరిస్థితి ఉందని, రెండు మూడు రోజుల్లో పంట కోతకు సిద్ధమై టన్ను 18 వేల రూపాయలకు వ్యాపారుల నుంచి రైతులు అడ్వాన్స్ కూడా తీసుకోవడం జరిగిందని, గాలితోపాటు వడగళ్ల వాన రావడంతో కాయ బాగా దెబ్బతినిందని, దీంతో ఎవరు పంటను తీసుకోకపోవడంతో పాటు జూస్ కి కూడా వెళ్లలేని పరిస్థితి ఉందని, రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. నిన్నటి నుంచి వ్యవసాయ, ఉద్యాన, రెవెన్యూ అధికారులు పంట నష్టం అంచనాలలో ఉన్నారని, రెండు జిల్లాల్లో యల్లనూరు, యాడికి, పెదపప్పురు, పుట్లూరు, లింగాల, జమ్మలమడుగు మండలాల్లో సుమారుగా 1,547 హెక్టార్లు పంట నష్ట పోయిందన్నారు. అదేవిధంగా 1,240 మంది రైతులు సుమారుగా 60 కోట్ల రూపాయల వరకు నష్టపోవడం జరిగిందని ఇప్పటివరకు అంచనా ఉందని, ఈ విషయమై సాయంకాలానికి, రేపు ఉదయానికి మరింత స్పష్టత వస్తుందన్నారు. పంట నష్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామన్నారు. తమది రైతుల పక్షపాత ప్రభుత్వం అన్నారు. రైతన్నల కోసం ఇన్సూరెన్స్ ఇప్పటికే ప్రభుత్వమే కట్టిందని, ఇన్సూరెన్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ ఏదైతే నిర్ణయిస్తుందో దాని ప్రకారం, విండ్ ఏ వేగంతో వెళితే దాని ప్రకారం ఇన్సూరెన్స్ వస్తుందన్నారు. ఒక హెక్టార్ కు ఇన్పుట్స్ సబ్సిడీ గతంలో 25 వేల రూపాయలు వచ్చేదని, ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి దానిని 35 వేలు చేశారని, ఏదైతే పంట నష్టపోయారో వారికి మొక్కల కోసం కూడా హెక్టర్ కు 70 వేల రూపాయలు అందజేస్తున్నామని, మొదటి సంవత్సరం 40 వేల రూపాయలు, రెండవ సంవత్సరం 30 వేల రూపాయలు అందజేస్తున్నామన్నారు. ఇన్సూరెన్స్ నిబంధనల ప్రకారం ఎంత ఎక్కువ వీలైతే అంత ఎక్కువ రావడానికి ప్రయత్నం చేస్తామన్నారు. రైతుపడే కష్టాలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి బాగా తెలుసని, ఖచ్చితంగా రైతులందరికీ తమ ప్రభుత్వం అండగా ఉంటామన్నారు. రైతుల బాధలు వర్ణనాతీతమని, దయచేసి రైతులు ఆత్మహత్యలు చేసుకోరాదని, ప్రభుత్వం మీ వెంట ఉంటుందని, ఇది రైతుల ప్రభుత్వం అన్నారు. అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, కడప జిల్లా కలెక్టర్ నిరంతరం అప్రమత్తంగా ఉంటూ క్షేత్రస్థాయిలో అధికారులతో పంట నష్టాలను పరిశీలించడం జరుగుతోందన్నారు. తాము రైతుల వెంట ఉంటామని, వారికి ఖచ్చితంగా న్యాయం చేస్తామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క రైతు వివరాలను, ఎన్ని చెట్లు నష్టపోయాయో అనేది రాసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రైతుల పొలాల్లో ఎన్నికలలో పంట సాగు చేసారు, ఎంత పెట్టుబడి పెట్టారు, ఎంత నష్టం వాటిల్లింది, తదితర వివరాలను రైతులతో మంత్రి అడిగి తెలుసుకున్నారు. రైతులు ధైర్యంగా ఉండాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు అండగా ఉంటారని తెలిపారు.ఈ సందర్భంగా సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణశ్రీ మాట్లాడుతూ శనివారం రాత్రి కురిసిన అకాల వర్షాల వల్ల యల్లనూరు, పుట్లూరు మండలాల్లో అరటి పంటలు నాశనమయ్యాయని, రెండు మూడు రోజుల్లో చేతికి వచ్చే పంట నాశనం కావడం చాలా బాధాకరమన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందకుండా ఉండేందుకు నిన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఈరోజు మంత్రి ఎస్.సవిత రైతులను పరామర్శించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఈ విషయం తెలిసిన వెంటనే 24 గంటల్లోపే పంట నష్టం జరిగిన రైతులకు నష్టపరిహారం అందించాలని అదేశాలివ్వడం జరిగిందన్నారు. ప్రతి హెక్టార్ కి నష్టపరిహారం అందించే విధంగా ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు. గత ఐదేళ్లలో ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. రైతులకు ఇన్పుట్స్ సబ్సిడీ 25 వేల రూపాయలు కాకుండా 35 వేల రూపాయలు ఇచ్చేలా జీవోను కూడా తీసుకువచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. ఉద్యాన పంటలు నష్టపోయిన రైతులకు సబ్సిడీతో



పాటు ఖచ్చితంగా నష్ట పరిహారం అందించేలా చూస్తామన్నారు. విండ్ ఏ వేగంతో వెళితే దాని ప్రకారం ఇన్సూరెన్స్ అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎంఐడిహెచ్ పథకం ద్వారా ప్రతి రైతుకి 70 వేల రూపాయలు మళ్లీ పంట పెట్టుకునేందుకు సాయం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నీర్జాంపల్లి గ్రామంలో పంటనష్టం జరిగి ఇద్దరు రైతులు ఆత్మహత్యాయత్నం చేసుకోవడం చాలా బాధాకరమని, వారికి తాము అండగా ఉంటామన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అకాల వర్షానికి నెలకొరిగిన పంటల నష్టాలను అంచనా వేయడానికి రెవెన్యూ, ఉద్యాన అధికారులతో జాయింట్ టీంను ఏర్పాటు చేశామన్నారు. అనంతపురం జిల్లాలోని యల్లనూరు, యాడికి, పుట్లూరు మండలాల్లో 22-03-2025న భారీ గాలులు, వడగండ్ల వాన కారణంగా అరటి పంటలు దెబ్బతిన్నాయని, 406 మంది రైతులకు సంబంధించి 559.60 హెక్టార్లలో రూ. 34.91 కోట్ల నష్టం అంచనా వేసిన మేరకు ప్రాథమిక పంట నష్టం నివేదిక సమర్పించబడిందన్నారు. 01.01.2025 ప్రకారం అరటి పంటకు ఇన్‌పుట్ సబ్సిడీ హెక్టారుకు రూ.25,000 నుండి రూ.35,000కి పెంచబడిందన్నారు. గాలి వేగం కోసం రిస్క్ కవరేజ్ వేగంతో మారుతూ ఉంటుందని, 50 కి.మీ హెక్టారుకు 29,850 రూపాయలు, 60 కి.మీ హెక్టారుకు 59,700 రూపాయలు, 70 కి.మీ హెక్టారుకు రూ.90,500 అందించడం జరుగుతుందన్నారు. రేపటిలోగా పంట నష్టం అంచనాలను రూపొందించడం జరుగుతుందన్నారు. నష్టపోయిన రైతులకు ఉద్యాన శాఖ పరిధిలో ఎంఐడిహెచ్ పథకం కింద కొత్తగా అరటి తోటలను నాటుకునేందుకు 70 వేల రూపాయలను హెక్టార్ కు అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నీర్జాంపల్లి గ్రామంలో పంటనష్టం జరిగి ఇద్దరు రైతులు ఆత్మహత్యాయత్నం చేసుకోగా, రైతుల కుటుంబ సభ్యులను జాయింట్ కలెక్టర్ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నరసింహారావు, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, కడప జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిణి, పులివెందుల ఆర్డీఓ చెన్నయ్య, ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, తహసీల్దార్ రాజు, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, స్థానిక నాయకులు, ఆయా శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# భార్యని చంపిన కేసులో భర్తకి జీవిత ఖైదు

◆ మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు :ఎస్పీ తుషార్‌డూడి



**బాపట్ల–నవభూమి :** మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 జూన్ 6న జరిగిన హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, రూ.1600 జరిమానా విధిస్తూ ఒంగోలు మూడవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డి.రాములు సోమవారం తీర్పు వెలువరించారు. వివరాల్లో కెళితే చినగంజాం మహా లక్ష్మికాలనీలో నివాసం ఉండే కత్తి శ్రీనుకు తన భార్య కత్తి దుర్గ తో మనస్పర్ధలు ఉన్నాయి. దీంతో ఆమె తన భర్తతో విభేదించి తన పుట్టింటిలో తన తల్లి తండ్రులు మల్లవరపు అంజయ్య, రాఘవమ్మ లతో కలిసి తన బిడ్డలతో నివసిస్తుంది. ఈ మనస్పర్ధలు మనసులో పెట్టుకొని 2024 జూన్ 6 న కత్తి శ్రీను చెట్లు నరికే కత్తితో ఆమె ఉన్న ఇంటిలోకి ప్రవేశించి ఆమెతో గొడవ పెట్టుకొని మెడమీద, భుజాల మీద కత్తితో దాడి చేశాడు. ఆమె తీవ్ర రక్త గాయాలతో అక్కడే చనిపోయినది. ఈ ఘటనపై మృతురాలు దుర్గ తల్లి మల్లవరపు రాఘవమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు చిన్నగంజాం పోలీస్ స్టేషన్‌లో అప్పటి ఎస్సై ఎమ్. శ్రీనివాస రావు కేసు నమోదు చేయగా ఇంకొల్లు సీఐ బత్తుల శ్రీనివాసరావు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు పంపారు. దర్యాప్తు కొనసాగించిన ప్రస్తుత ఇంకొల్లు సీఐ వై.వి. రమణయ్య భౌతిక సాక్షాదారాలను పరిశీలించి నిపుణులు ఇచ్చిన నివేదికను జతచేసి నేరం జరిగిన 6 నెలలలో దర్యాప్తు ముగించి సంబంధిత కోర్టులో 2024 సంవత్సరం డిసెంబర్ 27న అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు విచారణకు వచ్చిన అనంతరం బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి మార్గదర్శకత్వంలో జిల్లా పోలీస్ సిబ్బంది సాక్షులను కోర్ట్ లో సమయానుసారంగా హాజరు పరుస్తూ పటిష్టమైన గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్థవంతంగా విచారణ నడిపి సరైన సాక్ష్యాధారాలతో నిందితులపై నేరనిరూపణ చేసినందున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.ప్రశాంతికుమారి ప్రాసిక్యూషన్ తరుపున వాదించి నిందితుడు కత్తి శ్రీనుకు ఒంగోలు మూడవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డి. రాములు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, రూ.1600లు నగదు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. నేరం జరిగిన 9 నెలలోనే అతి తక్కువ కాలంలో నిందితుడికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష పడే విధంగా చర్యలు తీసుకొని, సరైన సాక్ష్యాధారాలు కోర్ట్ లో ప్రవేశపెట్టి సమర్థవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితుడు శిక్షించబడటంలో క్రియాశీలక పాత్ర పోషించిన అప్పటి ఇంకొల్లు సీఐ బత్తుల శ్రీనివాసరావు, ప్రస్తుత ఇంకొల్లు సీఐ రమణయ్య, చిన్నగంజాం పోలీస్ స్టేషన్ ఎస్సై ఎస్.రమేష్, కోర్టు కానిస్టేబుల్స్ నాగేశ్వర రావులను, కోర్ట్ లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ వై. శ్రీనివాసరావు లను బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించారు.

# గిట్టుబాటు ధర కల్పించండి




**బాపట్ల –నవభూమి :** నష్టం వస్తున్నా విశ్రమించక తనకు తెలిసి పని వ్యవసాయాన్ని వదలక గంపెండు ఆశలతో ఏటికేడు సాగు చేపడుతున్న రైతులు పంట గిట్టుబాటు ధరల కోసం ఆందోళన వ్యక్తం చేస్తున్న పరిస్థితి నెలకొంది. ప్రకృతి వైపరిత్యాలు ఎదుర్కొని తెగుళ్ళను తట్టుకుని సాగు చేసిన పంటలు కంటికి రెప్పల కాపాడుకునే కర్షకుల బాధలు తప్పటం లేదు. ఎండనక వాన అనక ఆరుగాలం కష్టించి పండిరచిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని అన్నదాతలు ఫ్లెక్సీలతో కలెక్టరేట్ కార్యాలయం ముందు సోమవారం జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి, జేసీ ప్రఖర్ జైన్‌లకు వినతిపత్రాలు అందజేశారు. నల్లమడ రైతుసంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన రైతుసంఘం నాయకులతో సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన వ్యక్తం చేశారు. తొలుత పట్టణంలోని చీలురోడ్డు సెంటర్ నుంచి రైతులు ర్యాలీగా కల్పించాలి మద్దతుధర కొనుగోలు చేయాలి పండిరచిన పంటలు నివారించాలి దళారుల దందాలను అంటూ నినాదాలు చేస్తూ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్ మాట్లాడుతూ ప్రస్తుత కూటమి సర్కార్ పాలనలో వ్యవసాయం చేస్తున్న రైతులు తీవ్ర మనస్థాపంతో ఉన్నారు. పండిరచిన ఏ పంటలకు కూడా గిట్టుబాటు ధరలు కల్పించడం లేదు. వ్యవసాయరంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయే పరిస్థితి దాపరించిందన్నారు. %–% ఎకరాకు రూ. 30 నుంచి 40 వేలు కాలు హెచ్చించి సాగుచేశారు. గతేడాది మొదటిసారి కోసిన పొగాకు క్వింటా రూ.10 వేలకు కొనుగోలు చేశారు. అదే పొగాకు ప్రస్తుతం 5 వేల లోపు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. అదే రెండోసారి, మూడోసారి కోసిన పొగాకు క్వింటా గతేడాది రూ. 18 వేలకు కొనుగోలు చేశారు. ప్రస్తుతం కనీసం రూ.10 వేలకు కూడా కొనేనాథుడు లేడు, పొగాకు ఉత్పత్తులతో తయారయ్యే సిగిరెట్, బీడీల ధరలు మాత్రం తగ్గడంలేదు. కంపెనీల లాభాలు తగ్గడంలేదు. షేర్లు పెరుగుతూనే ఉన్నాయి.గతంలో క్వింటా రూ.20వేలకు పైగా ఉన్న మిర్చిధర ప్రస్తుతం రూ.11 వేలు మాత్రమే పలుకుతుంది. తెల్లశెనగ గతంలో రూ.11,500 ఉండగా ప్రస్తుతం రూ. 6500 పడిపోయింది. ఎర్రశెనగ గతంలో రూ.8000 ఉండగా ప్రస్తుతం 5500 మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. ఇక ధాన్యం సంగతికి వస్తే మద్దతు ధర ఇస్తున్నామని ప్రకటించారే కానీ రైతులు పండిరచిన పంటలు పూర్తిగా కొనుగోలు చేయకుండానే కొనుగోలు కేంద్రాలను మూసివేశారు. ప్రస్తుతం రైతులు పండిరచిన వరి ధాన్యాన్ని మిల్లులకు తీసుకెళితే మిల్లర్లు 76 కేజీల బస్తాకు రూ. 1740 ఇవ్వాల్సి ఉండగా ప్రస్తుతం రూ. 1500 మాత్రమే ఇస్తామంటున్నారు. దీంతో గత్యంతరం లేని పరిస్థితిలో రైతులు బస్తాకు వందలు, వేలల్లో తేడాలు వస్తున్నా తప్పనిపరిస్థితిలో దళారులకు విక్రయిస్తున్నామంటూ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ముందు వారి భాదను విన్నవించుకున్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల –నవభూమి :** పట్టణంలోని త్రవ్వ కాలువ వద్ద బాపట్ల పురపాలక సంఘం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి,మందపాటిఆంధ్రేయ,ఆడే వంశీ, ఐనంపూడి షాలెం రాజు,తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు,పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే తగు చర్యలు: పట్టణ సీఐ రాంబాబు



**బాపట్ల – నవభూమి :**ఫిబ్రవరి మాసం నుంచి హెల్మెట్ పై ఎన్నో రకాల అవగాహన సదస్సు కార్యక్రమాలను నిర్వహించి చెప్తూ ఉన్నా ఒకరు కూడా హెల్మెట్ ధరించటం లేదని వాహనదారుల మీద మండిపడ్డారు. మనం వెళ్ళల్సిన దారిలో మనం వెళుతూ ఉన్న అనుకోని ప్రమాదం ఏదన్న జరిగినప్పుడు ప్రాణాలు పోయే అవకాశాలు ఉంటాయని. అలా ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు మన ప్రాణాలను కాపాడేది హెల్మెట్ మాత్రమే అని. అలాంటి హెల్మెట్ ధరించే విషయంలో ప్రజలు ఇంత నిర్లక్ష్య వహించటం బాగాలేదని అన్నారు.ఇకనుంచి హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే ప్రతి ఒక్కరి వాహనం సీజ్ చేయాల్సిన అవసరం ఉంటుందని. అలా జరగకుండా ఉండాలి అంటే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని. వాహనదారులను మందలించారు.

